# మీరు విశ్వాసం లోంచి పడిపోకుండా ఉండేందుకు కార్యక్రమం - 3.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఈరోజు జాన్ ఆంకెర్ బర్గ్ షోలో హైస్కూలు రోజుల్లో సంఘారాధనలకు క్రమంగా హాజరయ్యే యువతలో 70 శాతం కాలేజీకి లేక యూనివర్సిటీకి వెళ్లినప్పుడు క్రైస్తవ విశ్వాసంలోంచి వెనక్కి జారిపోతున్నారని, గణాంకాలు స్పష్టంగా తెలుపుతున్నాయి. విశ్వాసంలో పెరిగిన వీరు దాన్ని ఎందుకు వదిలిపేస్తున్నారు? యూనివర్సిటీలో చేరగానే తాము యిప్పుడు సండేస్కూల్లో లేమనే సంగతిని విద్యార్థులు వెంటనే గ్రహిస్తారు. యేసు ఎవరనే విషయాన్ని, క్రైస్తవ్యం ఎలా ప్రారంభమయిందనే అంశాన్ని ప్రొఫెసర్లు ప్రశ్నిస్తుంటారు. యేసు మృతుల్లోంచి లేచాడని ఎలానమ్మడం? బైబిలు ఎలా రూపొందింది? బైబిల్లోని సమాచారాన్ని మనం నమ్మవచ్చునా?

జ్ఞానయుక్తమైన అనుమానాల వలన తమ విశ్వాసాన్ని వదిలి పేశామని 32 శాతం క్రైస్తవ విద్యార్థులన్నారు. విశ్వసించడంపైన వారినిప్పుడు నమ్మకం కలగడం లేదు. జవాబు చెప్పలేని ప్రశ్నలు చాలా ఎక్కువగా ఉన్నాయని వారు తలుస్తున్నారు.

యేసు నిజమైన దేవుని కుమారుడని తాము నమ్మడం లేదని 63 శాతం యువక్రైస్తవులన్నారు.

యేసు పునరుత్థానుడయ్యాడని తాము నమ్మమని 51 శాతం ప్రజలన్నారు.

68 శాతం పరిశుద్ధాత్మ ఉన్నాడని నమ్మమని చెప్పారు.

కేవలం 33 శాతం, తాము పెద్దైన తర్వాత తమ జీవితాల్లో చర్చికి ముఖ్యత్వం ఉంటుందన్నారు.

ఐతే ఈ ఆలోచనల్ని మార్చగలము. క్రైస్తవేత్తర యూనివర్సిటీలో చేరినప్పుడు నా మనసులోని విశ్వాసాలన్ని సవాలు చేయబడిన సంఘటన నాకు గుర్తున్నది. కనుక, విశ్వాసంలోంచి పడిపోకుండా ఉండేందుకు మీ

బిడ్డలు యూనివర్సిటీలో చెరక ముందు నేర్చుకో వలసిన సంగతులని, ఈ కార్యక్రమంకు పేరు పెట్టాను. ఈ కార్యక్రమం కేవలం విద్యార్థులకే కాదు, క్రైస్తవేత్తరులతో కలిసి ఉన్న ప్రతీ క్రైస్తవునికీ అవసరం.

ఈనాటి అంశాన్ని చర్చించే అతిధి డా. డార్రెల్ బోక్ ఈయన నేడు దేశంలో యేసు చరిత్రను బోదించే పండితులలో ముఖ్యుడు, ప్రపంచ వ్యాప్తంగా లోకా సువార్తను అపోస్తలుల కార్యాలను బోధించే పండితుల్లో ఒకరు. డల్లాస్ థియోలాజికలు సేమినరీలో కొత్తనిబంధన అధ్యయనాలను బోధించే సీనియరు ప్రొఫెసరు. 30 పుస్తకాలను రచించారు. ABC, CNN, FOX, Discovery చానళ్లలో ప్రసంగించారు. ఈ జాన్ ఆంకేర్ బర్గ్ ప్రత్యేక కార్యక్రమంలో కలుసుకొమ్మని ఆహ్వానిస్తున్నాము.

****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మా కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాము. మీకిక్కడ ఒక ప్రశ్న. మీరు విద్యార్థులను యూనివర్సిటీ చదువులకు పంపించేముందు వారు ఎలాంటి ప్రశ్నలకు జవాబులు తెలుసుకోవాలి? వారు యేసు ప్రభువు నందు కోల్పోయిన విశ్వాసాన్ని కాపాడుకోదానికి. క్రైస్తవేత్తర యూనివర్సిటీకి, కాలేజీకి పంపించినప్పుడు అక్కడ అవిశ్వాసులైన ప్రొఫెసర్లు దేవుని గురించి, బైబిలు, యేసుని గురించి చెబుతుంటారు. చర్చిలో విద్యార్థులు వినిన సంగతుల్నే ప్రొఫెసర్లు చెబుతారని తలంచ కూడదు. ఈ అనుభవానికి మిమ్ములనూ వాళ్ళనూ సిద్ధపరచడానికే ఈ ప్రోగ్రాం చేస్తున్నాము. ఎందుకంటే వాళ్ళు విశ్వాసాన్ని వదులుకో కూడదు.

మనం యోహాను 3:16 లాంటి వచనాన్ని వింటుంటాం "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగా తన అద్వితీయ కుమారునియందు విశ్వాసముంచు ప్రతివాడునూ నశింపక నిత్య జీవము పొందునట్లు ఆయనను (యేసును) అనుగ్రహించెను". ఇది నిజంగా బైబిలు చెబుతున్న సందేశమేనా? నిజంగా యేసు క్రీస్తే చెప్పాడా? నిజంగా దీన్లో చరిత్రాధారాలున్నాయా? కాలక్రమంలో ఈ కథలో కొన్ని మార్పులు జరిగాయా? ఇది నాలుగో శతాబ్దంలో జరిగినదేనా? దీన్లో అనేక రకాల వాదాలున్నాయి. మేము నమ్మినది వాస్తవమని నిరూపించేందుకు మీకు కొన్ని సాక్ష్యాధారాల్ని చూపిస్తున్నాము.

నేటి మన అతిధి ప్రపంచంలోని ప్రఖ్యాత పండితులలో ఒకరు డా. డార్రెల్ బోక్ యేసు చరిత్రను గురించిన సుప్రసిద్ధ పండితులలో ఒకరు. లూకా సువార్తను అపోస్తలుల కార్యాముల గ్రంధాల్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. డల్లాస్ థియోలాజికలు సేమినరీలో కొత్తనిబంధన అధ్యయనాలను బోధించే సీనియరు ప్రొఫెసరు. ఈయన ABC, CNN, FOX, Discovery చానళ్లలో వస్తారు. సాధారణంగా విమర్శకుల ప్రశ్నలకు జవాబుల నిచ్చేందుకు ఒక పండితుడు కావలసి వస్తే ఈయనను పిలుస్తుంటారు.

డార్రెల్ మీరు వచ్చినందుకు సంతోషం. మీరు కొన్ని సంగతులను వివరించాలి. మర్మజ్ఞాన సువార్తల గురించి హమ్మాదీ రచనల గురించీ, ఆ తరువాత ఆ కాలంలో లోకంలోకి వచ్చిన వివిధ పుస్తకాలను గురించి మీరు మాకు చెప్పాలి, మా

విశ్వాసాన్ని అవి మార్చేశాయి. సువార్త పంతొమ్మిది వందల ఏండ్లుగా ప్రకటించ బడుతున్నది. ఇది క్రైస్తవ్యంలో ఒక భాగం. ఆ కాలంలో ఇతర గ్రంధాలు కూడా ఉన్నాయా, అవి ఉన్నాయంటే ప్రజలు వాటిని కూడా అంగీకరించాలని మనము గ్రహించాలి. ఐతే ఈ సనాతనత్వం మన వరకు ఎలా క్రిందికి వ్యాపించింది? నాలుగవ శతాబ్దంలో ఈ అభిప్రాయాలను గురించి రకరకాల వాదాలు జరుగుతుండే వన్నారు . సంఘం వీటిని నిర్ణయించే మిగతా వాటిని బైటపారేసింది.

అది నిజంకాదంటూ దానికి కారణాలను కూడా మీరు వివరించారు. మీరు చెప్పారు, ఈ వ్రాత ప్రతులను పరిశీలించడానికి ఒక మార్గం ఎమిటంటే, - నిజమే, ఆకాలంలో మనకు వ్రాత ప్రతులు దొరికాయి. రెండవ, మూడవ శతాబ్దపు ప్రతులు, యేసుని గురించి చెప్పాయి. అపోస్తలుల పేర్లు కూడా దీనిలో ఉన్నాయి. ఈ గ్రంధ రచయితలకు అపోస్తలులతో సంబంధం లేదు, ఆది సంఘంలోని క్రైస్తవ సందేశాలకూ, సిద్ధాంతాలకూ కూడా కనుగొనబడిన వ్రాత ప్రతులకు ఎలాంటి సంబంధము లేదు. వీటి సిదాంతం పూర్తిగా వ్యత్యాసమైనది. ఆరంభ కాలంలో బైబిలు బోధించిన ప్రధాన వేదాంతాన్ని మీరు ఈ రోజు మాకు వివరించాలి. ఆ తరువాత వీటితోటి దాన్ని పోల్చి చెప్పండి. ఆదిమకాలంలో క్రైస్తవులు దాన్ని చూసి మేము నమ్మినది ఇది కాదంటూ వారు ఆ పుస్తకాలను తిరస్కరించారు. సరే అక్కడేం జరిగిందో చెప్పండి.

**డా. డారెల్ బోక్:** చూడండి, రెండవ శతాబ్దపు మధ్య నడిచిన సంభాషణల ప్రధాన సిద్ధాంతాలు మన్ వద్ద ఉన్నాయి. నేటి మన చర్చకు నేను రంగాన్ని సిద్ధపరచాలి. పలువురు యూనివర్సిటీ ప్రొఫెసర్లు ఇరేనియసు సనాతనత్వానికి జనకుడంటారు. బైబిలు గ్రంధంలో ఏయేపుస్తకాలను ఉంచాలనే ఆలోచన, సనాతనత్వాన్ని పెంచి ఇతరులను ప్రక్కకు నేట్టివేయాలనే ఆలోచన, రెండవ శతాబ్దపు చివరి భాగంలో నెమ్మదిగా లేచి అభివృద్ధి చెందుతూ, నాలుగవ శతాబ్దం వరకు వ్యాపిస్తూ వెళ్ళింది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** దాదాపు 180 లో, ఇరేనియసు.

**డా. డారెల్ బోక్:** దాదాపు 180 లో, ఇరేనియసు. నేను చాలా ఏళ్ళు క్రితం కూర్చుని దేవుని సిద్ధాంతాన్ని మానవ రక్షణ సిధాంతాన్ని చదివి సనాతనత్వానికి జనకుదని చెప్పబడుతున్న ఇరెనియసుకు ముందు వీటిని చదివాను. ఈ పుస్తకాలలో అన్నిటిలో ఏదైనా ప్రధానాంశం ముఖ్యంగా కనబడుతున్నదా అని పరిశీలించాను. వీటన్నిటిలో ఒక ప్రధానాంశం ఉన్నదని గమనించాను. వాటిని మనం జాగ్రత్తగా చదవాలని భావిస్తున్నాను.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** దాన్ని ప్రజలకు తెరపైన చూపిద్దాం.

**డా. డారెల్ బోక్:** ఈ పనిని ఎందుకు చేస్తున్నామంటే, మీరు ఈ సంగతులను వినినప్పుడు, ఇది ఏదో ఒకే మత సిద్ధాంతంలా కనబడక పోవచ్చు. మరోవైపు, కొత్త నిబంధన బైబిలు వచనం కూడా కనబడక పోవచ్చు. ఐతే కొత్త నిబంధనలోని అంశాలను ఇది జాగ్రత్తగా పరిశీలిస్తున్నది. దీనిని సంగ్రహంగా చెబుతున్నాను. సృష్టికర్తయగు దేవుడొక్కడే, యేసు మానవునిగా దేవునిగా జన్మించాడు. నిజంగా శ్రమపొంది, పునరుత్తనుడై పైకి లేచాడు. అయన

మన ఆరాధనలకు అర్హుడు. రక్షణ అనగా వ్యతిరక శక్తుల నుండి విడుదల పొందటం ఇది పాప క్షమాపణల సంగతి కూడా. మానవాళిలో ఉన్న లోపాన్ని సరిదిద్దాలనే అవసరాన్ని బట్టి అందరూ దేవుని ముందు దోషులయ్యారు. దేవుడు ఈ లోకానికి ఇశ్రాయేలేయులకు ధర్మశాస్త్రం ద్వారా, ప్రవక్త్ల ద్వారా, చేసిన వాగ్ధానం నేరవేరడమే ఈ రక్షణ. ఒకే ఒక వ్యక్తి యేసు క్రీస్తు ఈ రక్షణను అందించాడు. దేవునితో సమాధాన పడడానికి మార్గాన్ని చూపించడమే కాక, మన పాపముల కొరకు మరణించి మార్గాన్నేర్పరచాడు. సరికొత్త ఉన్నత త్మీయ జీవితంలోకి మొత్తం మనిషి ప్రవేశించాలి. ఆత్మ, మనసు, అంతకంటే ముఖ్యంగా శరీరం. యేసు ద్వారా దేవుడు చేస్తున్న పనిని విశ్వసిస్తే ఎన్నటికీ అంతమవని ఆత్మీయ జీవితం లభిస్తుంది.

దేవుడు సృష్టికర్త కాదని చెప్పేవిధంగా విశ్లేషించా కూడదు. ఆయన సమస్తమును సృష్టించాడు. ఆదిలో సృష్టి ఎంతో మంచిదిగా ఉన్నది. యేసునూ, క్రీస్తును ఆయన వ్యక్తిత్వంలోని, పని లోను, వేరు చేసి చూపిందాన్ని మనం స్వీకరించాల్ది శ్రమలను అనుభవించాడని క్రైస్తవ్యం చెబుతున్నది. మూడవది, పాప పరిహారార్ధ బాలి, ఆత్మ ప్రకారమే కానీ నిజమైన విశ్వాసం కాదు. రక్షణలో, శరీర ప్రకారమైన పునరుత్థానం ఇమిడియుండి; అది ఈ లోకపు శ్రుష్టిలోకి వ్యాపించింది. అనగా దీని అర్ధం, నాలుగవది, యేసు విశ్వాసానికి దారిచూపేందుకు మాత్రమే రాలేదు. ప్రవక్తగా మత జ్ఞానాన్ని వివరించే బోధకునిగా, విశ్వాసపు మాదిరిగా ఉండేందుకు రాలేదు. ఆయన చేసిన పని విశ్వాసానికి దారి చూపించింది. ఆయన ప్రవక్త కంటే మించిన వాడు. ఆరాధింప బడుతూ, దేవినితో, కుమారునితో మహిమ పంచుకున్నాడు.

మొదటి రెండు శతాబ్దాలలో వచ్చిన సిద్ధాంతాలలోని ముఖ్యాంశం ఇది. క్రైస్తవ్యంలోని ప్రధాన కార్యాలలో కొన్ని మొదటి రెండు శతాబ్దాలలో జరగడం మనం చూడగలం. నాస్తికుల పక్షంగా చెబితే క్రైస్తవ్యంలోని ఈ భాగంలో నుండి అనాలి. మీరీ కథను విని చూడగలరు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఔను కనుక ఇరెనియసు కాలానికి ముందు 180లో, దానికి ముందున్న వ్రాత ప్రతులను పరిశీలించి చూస్తే యేసు కనిపిస్తాడని చెబుతున్నారు. ఆయనను గురించి సువార్తలలో వ్రాశారు. సువార్తల కంటే ముందుగా వచ్చిన పౌలు వ్రాసిన పత్రికలూ కూడా లభించాయి. తర్వాత అపోస్తులుల శిష్యులు కూడా ఉన్నారు. పేతురు బోధించినప్పుడు, పౌలు బోధించినప్పుడు, యోహాను బోధించినప్పుడు, వీరు వారి ముందు కూర్చుని ఆ బాధల్ని వినే వారు. వారి రచనలు కూడా మనకు లభించాయి.

**డా. డారెల్ బోక్:** ప్రసంగాలో అపోస్తులుల కార్యములలో ఉన్నాయి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అపోస్తులుల కార్యముల ప్రసంగాలు ఇలాంటివి అనేకం ఉన్నాయి. మీరు కొత్త నిబంధన గ్రంధంలో చేర్చని 27 పుస్తకాలను పరిశీలించినా లేక అపోస్తులుల శిష్యులు వ్రాసిన రచనలను పరిశీలించినా వారి తర్వాత వచ్చిన భక్తులను గమనించినా మీరిప్పుడు చెప్పిన అంశాలన్నీ వారి రచనలలో కనపడతాయి.

**డా. డారెల్ బోక్:** నిజమే. దీనిలోని ముఖ్యంశమేమిటంటే, ఈ అధారాలన్నిటిలోను ఒకే రకమైన వేదాంత సిద్ధాంతం కనబడుతుంది. రెండు శతాబ్దాలుగా ఇది ఉన్నది. దీనిని మనం పదే పదే చూడగలము, దీనిలోని భావాన్ని

కొంత ప్రత్యేకమైన పదజాలంతోను, కొంత వ్యత్యాసమైన ఒత్తిడితోను వాడారు. ఆ ప్రధాన కథయే అందరికీ చెప్పాబడుతూ తరతరాలకూ వ్యాపిస్తున్నది. ఆ పద్ధతుల భాష ఇది కాదనేది మీరు గ్రహించగలరు. ఎందుకంటే ఈ పద్ధాతులనేవి ఇక్కడే పెరుగుతూ వస్తుంటాయి. ఇది కొత్త నిబంధనలోని ప్రత్యేక వాక్యభాగాల భాషగా ఉండవలసిన అవసరంలేదు. ఎందుకంటే కొత్త నిబంధనలో ఆ వాక్యభాగాలు చేస్తున్న పనినీ దాని ఫలితాలని మనమిప్పుడు చూస్తున్నాము. ఈ వాక్యభాగాలు మొత్తం కథనెలా చూస్తున్నామో గుర్తిస్తున్నాం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది. కొద్దిసేపైనా తరవాత ప్రజలకు ఈ వాక్యభాగాన్ని చూపించి వాటిల్లో ఈ భావం ఉన్నదని వివరించి తెలుప బోతున్నాం. ఇప్పుడు కొంచం పాత్రల్ని మారుద్దాం విద్యార్థి యూనివర్సిటీలో తరగతిలోకి వచ్చాదనుకోండి, మీరక్కడ విమర్శించే ప్రొఫెసరు. సరే, డా. డార్రెల్ క్రైస్తవుడు కాదని మీరందరూ ఊహించుకోండి. ఐతే ఈ పుస్తకాలను చదివాడు అతడి ఆలోచన వేరుగా ఉన్నది. మీరన్న మాటకు అతడు స్పందించాడు. ఏవిదంగా సందిస్తాడు.

**డా. డారెల్ బోక్:** చూడండి. ఈ పుస్తకాలు ఎంత పురాతన కాలంలో వచ్చాయనే సంగతిని సవాలు చేసేందుకు ఏదో ఒక మార్గ ముంటుందని నేను నొక్కి చెబుతున్నాను. అవి ఉన్నాయనే అంశాన్ని సవాలు చేయలేదు. అవి ఉన్నాయి కనుక ఇవి ఎంత పాతవనేదే ప్రశ్న. ఇవి మనల్ని యేసుతోటి కలుపుతున్నాయా? అనేక సంగతులు జరిగిన ఈ విరామ కాలాన్ని గురించి వారు లోతునా చర్చించా బోతున్నారు. ఈ ఆధారాలతో మనం చూస్తున్న వంశావళిని గురించి వారు వాదిస్తారు. ఔను ఇది మొదటి శతాబ్దపు వంశావళి కావచ్చునంటారు. మనం మాట్లాడుతున్న ఆ తరువాత వచ్చిన ఆధారాలకన్నా ఎంతో మెరుగైన వంశావళి దీనిలో ఉండే అవకాశం కూడా ఉన్నది; ఇది నిజం. ఐతే మనం ఇప్పటికీ యేసు క్రీస్తును ఈ ఆధారాలతోటి కలపనే లేదు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఊ. ఐతే ఈ విరామం 20-40 ఏళ్లే కనుక, ఇక్కడ మనకు పెద్ద విరామం లేదు. అదే సమయంలో క్రైస్తవులు ఆనాటి రోమను సామ్రాజ్యమంతటా సంఘాలను స్థాపిస్తున్నారు. కీర్తనలు పాడుతూ విశ్వాసులు సువార్తను ప్రకటిస్తున్నారు.

**డా. డారెల్ బోక్:** దీనిలోని సిద్ధాతం. అంతర్గతంగా ఉన్న పారంపర్యం ఈ సంఘటనలలోని అనుభవాలకు, ఆకాలనికి మనల్ని తీసుకెళ్తుంది. గత ప్రోగ్రంలో మేము దీన్ని గురించి ప్రస్తావించాం. మేమ్ము ఏంచెప్పాలనుకుంటున్నామంటే, అనేక సంఘటనలు చాలా ఎక్కువ చేసి అతిశయోక్తిగా చెబుతున్నారని, అసలు సంఘటన జరిగినప్పుడు ఆయారచయితలు జీవించలేదంటున్నాం. ఔను సంఘటనలకు చాలా కాలం తర్వాతనే ఆ రచయితలు వచ్చారు ఐతే ఆధారాలకు అందించబడినవి, ఈ ఆధారాలు వేటిల్లోంచి వచ్చాయో ఆ పారంపర్యం, ఈ ఆధారాలు వెతిల్లోంచి వచ్చాయో ఆ కథలను బట్టి, వాటిని వెనక్కి నెత్తి విరామాన్ని మూసెయ్యగలం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** సరే. ఇప్పుడు చిన్న విరామం తీసుకుందాం. దీన్ని గురించి ఆలో చించేందుకు మీకు 30 సెకన్లనిస్తున్నాం. ఆ తరువాత మళ్ళీ వస్తాం. డార్రెల్ మనకిప్పుడు చెప్పిన సంగతులకు అధారాలయిన కొన్ని బైబిలు వచనాలను నేనిప్పుడు మీకు చూపించ బోతున్నాను.

***

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది. మేము మళ్ళీ వచ్చాం. ఈ రోజు మేమిక్కడ చర్చిస్తున్న అంశం గురించి నేను కాలేజీలో చేరకముందు ఎవరైనా నాకు చెప్పి ఉంటె బాగుండేది. ఎందుకంటే నేను క్రైస్తవేత్తర యూనివర్సిటీకి వెళ్లి చదివాను - ఇల్లేనియసు యూనివర్సిటీ - నేను క్రైస్తవుడనని తెలిసి ప్రొఫెసర్లు అక్కడుండేవారు. ఎందుకు దీన్ని నమ్ముతున్నానని వారు నన్నడిగేవారు. తరువాత, అంతవరకు నేను అధ్యయనం చేయని బైబిలు సంగతులను తీసుకుని, నన్ను ప్రశ్నలడుగుతుండేవారు.

ఆ ప్రశ్నలలో ఒకటి, వేదాంతం కొంచం మారిందా? యేసు మరణం తర్వాత క్రైస్తవులు కొత్తగా మరొక కొత్త యేసును సృష్టించారా? లేక సంఘనాయకులు నాలుగవ శతాబ్దంలో, ఈ సిద్ధాంతాలను ప్రజలపైన బలవంతంగా రుద్దారా? కొత్త కాలేజీలో చేరిన మీకా సంగతి తెలియదు. నేను అధ్యయనం చేసికనుగోనాల్సివచ్చింది. ఇప్పుడు మీరు మీ పిల్లలను యూనివర్సిటీ చదువుకు పంపిస్తున్నారు. వారికి క్రైస్తవ్యమేలా మొదలయ్యిందో తెలియదు. మనం నమ్మిన సత్యాలు వీరు యూనివర్సిటీకి వెళితేసమస్యలలో పడతారు. కనుకనే బాల్యం నుండి సంఘంలో పెరిగిన క్రైస్తవ విద్యార్థులు యూనివర్సిటీకి వెళ్లగానే విశ్వాసాన్ని కోల్పోతున్నారు.

ఇక్కడ డార్రెల్ ప్రపంచమంతతికి తెలిసిన గొప్ప పండితుడు. ఈ మర్మాన్ని మనకు వివరిస్తున్నారు. ఈ వేదాంతాన్ని గురించి మనం చర్చించుకున్నాం. క్రైస్తవ్యంలోని ముఖ్య విశ్వాసాలు కొత్త నిబంధనలోని 27 గ్రంధాలలో మాత్రమే కాకుండా మొదట అపోస్తులుల శిష్యులలోను, తర్వాత సంఘకాపరులలోను కనపడినాయి. మీరు ఎటు వైపుకు చూసినా వీటన్నిటిలోను ఒక కేంద్ర సిద్ధాంతాన్ని గమనించగలము. ఐతే కొంచం వెనక్కెళ్ళి మొదట 27 పుస్తకాలను పరిశీలిద్దాము. ప్రతీ ఒక్కరూ స్నేహితులు, శత్రువులక్కూడా యేసు విచారణ సంగతి తెలుసు దీన్ని డాక్యుమెంటరీలలో చూశాం. అనేక సినిమాలోనూ చూశాం. నేరవిచారణ చేస్తూ ప్రధాన యాజకుడు అడిగాడు మార్కు సువార్త 14:61-62. తిరిగి ప్రధాన యాజకుడు పరమాత్ముని కుమారుడవైన క్రీస్తువు నీవేనా అని ఆయనను అడుగగా యేసు, ఔను నేను మీరు మనుష్యకుమారుడు సర్వశక్తిమంతుని కుడి పార్శ్వమున కూర్చుండుటయు, మేఘారూఢుడై వచ్చుటయు చూచేదరనెను. మనకిక సాక్షులతో పనియేమి? ఇది దేవదూషణ ఇతడు మరణమునకు పాత్రుడు. సరే. ఈ వచనాన్ని గురించి మనకందరికీ తెలుసు. యేసును గురించి ఇది యేమని చెబుతున్నది?

**డా. డారెల్ బోక్:** సిలువ శిక్ష నుండి వెనక్కెళ్ళి గమనిద్దాం. ఎందుకంటే మీరు తీవ్ర నాస్తికులు కాకపోతే, యేసును సిలువ వేసిన సంఘటన శారిత్రలో జరిగిందని తప్పక నమ్ముతారు. పొంతి పిలాతు పాలనలో యేసును సిలువ వేశారని మనలో పలువురికి తెలుసు. కొత్త నిబంధన దీన్ని చెప్పడమేకాదు. Antiquities 18.-64 గ్రంధంలో యొసీఫసు కూడా దీనిని రాశాడు. Annuls 15. గ్రంధంలో టాకిటస్ కూడా దీనిని రాశాడు. కనుక మనకీ అంశంలో అదనపు సాక్ష్యాధారాలున్నాయి.

దేవదూషణకు సిలువ శిక్ష యూదుల రాజునని చెప్పుకున్నందువలన యేసుకు సిలువ శిక్ష వేశారని సువార్తలు చెప్పాయి. రోమనులకు రాజుల గురించిన స్థిరాభిప్రాయం రాజుల్ని మేమే నియమిస్తాం, మీరు కాదు. చట్టాన్ని వారు పూర్తిగా పాటిస్తారు. మీరు మా చట్టానికి లొంగండి. మేము మిమ్మల్ని నడిపిస్తాం. సరిగా నడిపించడంలో సిలువ శిక్ష ఒక భాగం దైవదూషణకు యేసుకు సిలువ శిక్ష.

మనం, యేసు సిలువ శిక్ష గురించి, మెసయ్య అనే పదాన్ని గురించి చెప్పినప్పుడు నాస్తికులు ప్రశ్నిస్తుంటారు. ఇలా జరిగిందని ఎలా చెప్పగలరు? యేసు మాత్రమే దీన్ని చెప్పాడు కదా? గుర్తించుకోండి. వారు లోకానుసారం ఆలోచిస్తున్నారు. పునరుత్థానుడై, న్యాయతీర్పులో ఏం జరిగిందో చెప్పగల యేసును గురించి వారు ఆలోచించలేదు. ఐతే అక్కడేం జరిగిందో తెలుసుకునే ఇతర మార్గాలున్నాయి. నికోదేము, అరిమతయి యోసేపు, సనహెద్రిను సభలో ముఖ్య సభ్యులకు ఇవన్నీ తెలిసి ఉంటుంది. పౌలుకు, మొదట్లో సంఘాన్ని హింసించిన ఇతనికి, యేసుకు వ్యతిరేకంగా ఆ కాలపు యూదులు యేమని పథకాలు పన్నారో తప్పకుండా తెలిసే ఉంటుంది. ఎందుకటే అతడే మొదట్లో క్రీస్తు విరోధి. ఇక్కడ అన్న కుటుంబానికి, యేసు కుటుంబానికి కొంత విరోధం సాగుతుండేది. అన్న వారసులలో ఒకడు 60 లలో యాకోబు మరణానికి కారకులు. అనగా ముప్పై ఏండ్ల కుటుంబ కలహం యేరూషలేములో సాగింది. 25 వేల నుండి 75 వేల ప్రజలున్న ఈ నగరంలో యూదాయిజం లోని సత్యం ఏవైపు సాగుతుందనే అంశాన్ని గురించి యాజకుల అభిప్రాయాలను గురించి ప్రజలు వాదాలాడుకుంటూ జీవించేవారు.

కనుక దీని వలన తీర్పు కాలంలో మనసులోని సంగతులు బాహాటంగా చెప్పడానికి అవకాశంలభించింది. కనుక , "నేను మేస్సయ్యనే కాక దేవుని కుమారుడనని" చెప్పాడన్నారు. ఐతే, దేవుని కుమారుడనేది చాలా ముఖ్యమైన బిరుదు. మన సువార్తల కదా అన్ని స్థాయిలలో బలాన్ని ఇస్తున్నది. ఇది సత్యమని నిరూపించే నిర్ణయ ప్రమాణాల్లో ఇదొకటి ఇది పెక్క భాగముల దృవీకరణ.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఇది 82 సార్లు కనిపిస్తుంది. యేసు తనను గురించి చెప్పుకున్నాడు.

**డా. డారెల్ బోక్:** ఈ పదం విచిత్రంగా వాదబడుతున్నది. యేసు తనను గురించే దీన్ని వాడాడు. ఆది సంఘం, పత్రికల్లో యేసును గురించి దీన్ని వాడలేదు యేసును గురించి వారూ చెప్పలేదు. యేసు తనను గురించి ఇలా చెప్పుకున్నాడు. దానియేలు 7 లోని వివరాల్ని చూడండి. ఇది అసాధారణ వాక్యభాగం - ఎందుకంటే మనుష్యకుమారుడనగా అతడు మానవుడు - దావీదు కుమారుడనగా దావీదు యొక్క సుతుడు. చార్లెట్ కుమార్తె అనగా ఆమె ఆమె కుమార్తేయే. గాని ఈయన మేఘారూడుడై వస్తున్నాడు. దేవుడు మాత్రమే పాత నిబంధనలో మేఘాలపై వస్తాడు కనుక ఇక్కడ మానవుడు దేవుడు చేసే పనిని చేస్తున్నాడు. అంతమాత్రమే కాదు. ఆయన వచ్చి ఆ మహావృద్ధుని వద్ద ఆదిపత్యాన్నందుకుని, ఆయనతో కలిసి ప్రభుత్వం చేస్తున్నాడు.

కనుక దేవునితోటి పరలోకంలో కూర్చుని అధికారాన్ని పంచుకునే హక్కును యేసు ప్రకటించుకుంటున్నాడు. పరలోకంలో దేవునితోటి ప్రభుత్వం చేస్తున్నాడు. ఆ కాలపు యూదుల పాలనలో దేవుడు ఎవరితోనూ తన మహిమను

పంచుకోలేదు. కనుక ఈ అధికారాన్ని దేవునితో పంచుకోవడమనే ఆలోచన సవాలు కరమైనది. యూదుల నాయకులు ఈ విధంగా తలంచి నందున యేసు దైవదూషణ చేస్తున్నాడని నిందించారు. ఐతే ఆయనే మంటున్నాడంటే - మీరేం తలిస్తే అలానన్ను చెయ్యండి. మీరు నన్ను సిలువ వేసి చంపినా సరే. దేవుడు నా హక్కును రుజువు చేస్తాడు. శూన్యసమాధిని చూసినప్పుడు. నేనింకా సజీవునిగానే ఉన్నాననే సంగతి తెలుసుకోండి. మీరు నన్ను నన్ను సంప్రదించ దలిస్తే www.right hand of God లో సంప్రదించండి.

వేరుగా చెబితే, దేవుడీ తగాదాలో ఓటు వేస్తాడు దీన్లో పునరుతానమే ఒతుగా ఉంటుంది. కనుక ఇది అధికార స్థాపన. ఈ అధికార స్థాపన యేసు వరకు వెళ్తున్నది. యేసు పరిచర్య మధ్యలో ఈ అధికార స్థాపన ఆయన వరకు వెళ్తున్నది. ఆయన పరిచర్యను గురించి ఇది చెబుతున్నది. శిష్యుల విశ్వాసాన్ని గురించి చెబుతున్నది. అది వారికి ఎక్కడ లాభించిందనేందుకు ఇది సాక్ష్యాధారం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఔను. మనుష్య కుమారుడు పాపాల్ని క్షమిస్తా నన్నాడు.

**డా. డారెల్ బోక్:** మార్కు రెండవ అధ్యాయంలో, పక్షవాయువు రోగిని బాగు చేస్తూ మనం చూడలేని దానిని వాడాడు - పాపక్షమాపణ చూడలేము - మనం చూడ గలిగినదేమిటంటే ఆ రోగి బాగుపడుట. ఆ రోగిని బాగు చేసిన తర్వాత యేసు చప్పినది, "పాపం,ఉలు క్షమించుటకు మనుష్య కుమారునికి అధికారము కలదని చెప్పి, నీ పరుపెత్తుకొని వెళ్ళుమన్నాడు". రోగి నడుస్తుంటే నడకయే మాట్లాడింది. పాపాలు క్షమించే అధికారం మనుష్య కుమారునికున్నది. మన పాపాలను దేవుడు మాత్రమె క్షమించా గలదు. కనుక మరొక దైవ మానవ సిలువ మొదటి మూడు సువార్తలలో జరుగుతున్నది, ఇది చాలా ముఖ్యమైన అంశం. కొందరు నాస్తికులు యోహాను సువార్తలో ఉన్న ఉన్నత వేదాంతం మొదటి మూడు సువార్తలలో లేదని గట్టిగా వాదిస్తున్నారు. చూడండి, యోహాను సువార్త ఉన్నత వేదాంతాన్ని తేటగా బోధిస్తున్నది ఐతే యేసును గురించి ఉన్నత వేదాంతం మొదటి మూడు సువార్తలలో ఉన్నది - తానే వారినని చెప్పుకోవడం, తన పనులను గురించి, తన గురించి ప్రకటించడం.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** అందుకే బాప్తీస్మమిచ్చు యోహాను మాటనాకు నచ్చింది. "రాబోవు వాదము నీవేనా, మేము మరొకరి కొరకు కనిపెట్టాలా? " యేసు జవాబులో సమస్తం ఇమిడి ఉన్నది.

**డా. డారెల్ బోక్:** మీరన్నది నిజం. “గుడ్డి వారు చూపు పొందుచున్నారు. కుంటివారు నడుస్తున్నారు. బీదలకు సువార్త ప్రకటింపబడుచున్నది" రక్షణ కాలం వచ్చినప్పుడు దేవుడు చేసే పనిని గురించి చెబుతూ యెషయా, ఈ మాటల్ని తన పుస్తకంలో రాశాడు. నా క్రియల్ని బట్టి నన్ను తెలుసుకొందురని యసు చెప్పాడు

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** మంచిది, డార్రెల్ యేసు చెప్పిన ఆ మాటను అనేక రకాలుగా నిరూపించగలము. నాస్తికుల ద్వారా విశ్వాసుల ద్వారా కూడా, యూదులు రోమనుల ద్వారా దీన్ని గురించిన వివరాలు అనేక గ్రంథాలలో

లభిస్తున్నాయి కనుక ఇది నిజం ప్రశ్న ఏంటంటే కాల క్రమంలో ఈ సందేశం క్రింది తరాలకు ఎలా వచ్చింది? ఏం జరగా బోతున్నదాని యేసు చూశాడు? దేన్నీ సిద్ధం చేశాడు?

**డా. డారెల్ బోక్:** చూడండి, యేసు ఏం చేస్తున్నాడంటే, తాను మెసయ్యనని చెప్పుకుని, దేవుని ప్రణాళికలో త్యాను ఒక ముఖ్యమైన భాగమని ప్రజలకు తెలుపుతున్నాడు, యేమని చెబుతున్నాడంటే, తాను దేవుని రక్షణను అందించే అభిషిక్తుడనని ప్రకటించుకుంటున్నాడు. దైవకార్యంలో ముఖ్యభాగంగా ఉనాడు. ఈయన ఎవరని ఈ వాక్యభాగం చెబుతున్నది. కనుక దీనిని సిద్ధం చేస్తున్నాడు. మనం చూస్తున్న సంగతులు, చూసిన సంగతులు, సంఘటనలకు, ఆధారాలకు మధ్యనున్న వేరామాన్ని తెలుపుతున్నది. ఈ విరామం క్రమక్రమంగా తరిగి పోతున్నందున, యేసు క్రియలో సంబంధించిన సంఘటనలు, దానిలోంచి వచ్చిన వేదాంతం సందేశాన్ని వివరించ గలుగుతున్నాయి. కనుక విరామాన్ని మనం అక్షరాలా తగ్గించివేశాం. ఇప్పుడీ విరామం దాదాపు పూర్తిగా అంతరించి పోయినట్లున్నది. ఐతే సిద్ధాంతాల్ని వ్యక్తం చేసి ప్రకటించే వివిధ పద్ధతులలో ఎలాంటి అభివృద్ధిలేదని మనము ఇక్కడ తలంచ కూడదు. ఐతే రక్షణనందించగలిగినది యేసు క్రీస్తు మాత్రమెనని బోధించే ఈ ప్రదానంశాన్ని యేసు ప్రజాలందరికి ప్రకటించాడనే సంగతిని సాక్షులుగా ఆయన శిష్యులు గ్రహించారు. కనుక దీనిలో బెదాభిప్రాయాలసేవి లేవు. దీనిలోని ప్రధాన సిద్దాంతానికి పలువురు రచయితలు, వివిధ స్థాయిలలో ముఖ్యత్వాన్ని ఆపాదిస్తూ వ్రాసిన పుస్తకాలు మనకు లభించాయి. వీరు దీనిలోని వేర్వేరు అంశాలను ఎత్తి చూపిస్తూ వ్రాశారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఔను, ఐతే దీన్ని వీరు సాక్షులుగా గ్రహించడం నాకు నచ్చింది. గ్రహించడం మాత్రమె కాదు. యేసు వారిని ఎంచుకుని, మీరు సర్వ లోకమునకు వెళ్లి సర్వ సృష్టికి, సువార్తను బిధించాలని ఆ అపోస్తలులకు ఆజ్ఞాపించాడు.

**డా. డారెల్ బోక్:** అపోస్తాలుడు చేయవలసిన పనిని గురించి మనం ముఖ్యంగా తెలుసుకోవలసిన దేమిటంటే, ఇది చాలా ప్రత్యేకమైన పని. అపోస్తలులకార్యములలో యూదాకు బదులుగా మరొక వ్యక్తిని వెతుకుతూ, ఆవ్యక్తి యేసుతోటి మొదటి నుండి ఉంది ఉండాలని చెప్పారు. యేసును గురించి బాగా తెలిసిన వ్యక్తి యేసు వారిని సాక్షులుగా నియమించాడంటే, వీరు ఏవిధమైన సాక్షులముగా ఉన్నామో, మేము అటు వంటి సాక్షులము కాము. మేము వీరిభుజాలపైన నిల్చుని ఉన్నత స్థానంలో ఉన్నాము. యేసు చేసిన పనులు చూసి, ఆయన బోధలను విని దానిని గురించి ఇతరులకు ప్రకటించిన శిష్యులు వీరు. అపోస్తలులకార్యములల్లో సాక్షులనగా అర్థం ఇదే. తన పరిచర్య మధ్యలో ఆయన వారిని తన చుట్టూ కూర్చున పెట్టుకుని వారికి సువార్తను బోధిస్తూ వారిని సిద్ధ పరచినది ఇందుకోసమే.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** ఊ, పలువురు అపోస్తలులు 65-67 కు గతించారు. యోహాను 95 వరకు ఉన్నాడు. నూరవ సంవత్సరానికి, అధికారిక అపోస్తలుల సాక్షులు ఎవ్వరూ లేరు.

**డా. డారెల్ బోక్:** నిజమే

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఆ సమాచారం మూసివేయ బడింది.

**డా. డారెల్ బోక్:** నిజానికి కొత్త నిబంధన గ్రంధంలో సాక్షుల గురించిన సంగతులన్నీ బాద్రపరచాబదినాయి. కొత్త నిబంధనలో మనం చదువుతున్న సంగతులన్నీ ఇవే. యేసుతో కలిసి జీవించిన ఆదితరాల వద్దనుండి లేక వీరితో సంబంధం కలిగి ఉన్న ప్రజల వద్ద నుండి మనకు కొత్త నిబంధన ద్వారా లభించిన వివరాలివి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** ఇది బలమైన శాక్ష్యం ఇది నిజంగా జరిగింది. చెప్పే సంగతులు మీకు అర్థమవుతున్నాయనుకుంటాను. సాక్షులు లోకంలోకి వెళ్లి ఏవిధంగా బోదించారనేదే కాక, వారి శిష్యులు ఈ బోధలనేలా గ్రంధస్తం చేశారో కూడా చూద్దాం. మరి మనకు బైబిలు ఎలా లభించింది? ఆయా పుస్తకాలనెలా ఎంచుకున్నారు, ప్రజలకు తెలుసు కోవాలని ఉంది- ఆ పుస్తకాలనెవరు, ఎందుకు ఎంపిక చేశారు? ఎందుకు కొన్నింటిని వదిలారని కొందరి ప్రశ్న. ఈ సంగతులను గురించి తరువాతి కార్యక్రమంలో చర్చించబోతున్నాము. అందరూ తప్పక చూడండి.

మరిన్ని కార్యక్రమాలను చూడటానికి మా ఉచిత

ది జాన్ ఆంకర్బర్గ్ షో app

"Pray to accept Jesus Christ" @JAshow.org ను చేసుకోండి.

కాపీరైట్ 2015 ATRI.